
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి



## సాయిబాబా మందిర వార్షికోత్సవ వేడుకలు

**నడిగూడెం, అక్టోబర్ 30 ప్రభాతవార్త**

స్థానిక శ్రీ షిర్డి సాయిబాబా మందిర 21వ వార్షికోత్సవ వేడుకలను నవంబర్ 4, 5 తేదీలలో రెండు రోజుల పాటు ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. 4న సుప్రభాత సేవ, మంగళస్నానం, కాగడా హారతి, విఘ్నేశ్వర పూజ, అఖండ జ్యోతి ప్రజ్వలన, సాయినామ సంకీర్తన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 5వ తేదీన సు ప్రభాత సేవ, కాగడా హారతితో పాటు పంచామృతాలతో అభిషేకాలు, ప్రత్యేక పుష్పాలంకరణ, సాయి సత్సంగం, మద్యాహ్న హారతి, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. గత 20 ఏళ్లుగా ప్రతి ఏటా వార్షికోత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. రోజు రోజుకు ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్య పెరగడంతో పాటు కోరిన కోరికలు తీరడంతో ఆలయం దినదినాభివృద్ధి చెందుతుంది. వార్షికోత్సవ వేడుకల నిర్వహణకు దాతలు ముందుకు రావడంతో ఘనంగా నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు.

## -మూడున్నర దశాబ్ధాలకు మళ్లి కలిసారు..

**- పూర్వ విద్యార్థుల అత్మీయ సమ్మేళనం**

**మిర్యాలగూడ క్రైం, అక్టోబర్ 30 ప్రభాతవార్త**



మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1985-87 ఇంటర్ ఎంపిసి బ్యాచ్‌కి చెందిన పూర్వ విద్యార్థులు మూడున్నర దశాబ్దాల తరాత్వత మళ్లి కలిసి అత్మీయ సమ్మేళన కారయ్రక్రమాన్ని అదివారం నిరవ్హించారు. అనంతరం ఇంగ్లీష్ లెకచ్రరర్ రామారావు, పిడి రామచంద్రయ్య, మ్యాథ్ లెకచ్రరర్ ధనుంజయలను అహావ్నించి శాలువాలతో ఘనంగా సతక్రరించారు. ఈ సందర్భంగా వారు మాటాల్డుతూ 35ఏళ్ల తరాత్వత కలుసుకున్న పూరవ్ విద్యార్థులందరూ అనాటి మధుర స్మృతులను జ్ఞాపకాలు గురుత్ చేసుకున్నారు. సన్మానాల అనంతరం లెకచ్రరుల్ పూరవ్ విద్యార్థులను అశీరవ్దిసూత్ ఉన్నతస్థాయికి ఎదగాలని అకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పూలిజాల వెంకటేశవ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్‌కు మించి కబడ్డికి ఆదరణ తెచ్చేందుకు కృషి

**కోదాడ రూరల్, అక్టోబర్ 30 ప్రభాతవార్త** భారతదేశంలో క్రికెట్‌కు మించి కబడ్డికి ఆదరణ తెచ్చేందుకు రాష్ట్ర కబడ్డి అసోసియేషన్ కృషి చేస్తుందని రాష్ట్ర కబడ్డి ఒలంపిక్ అసోసియేషన్ రా ష్ట్ర కార్యదర్శి జగదీశ్వర్ యాదవ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎంఎస్ కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2014కు ముందున్న కబడ్డి క్రీడకు, నేటి కబడ్డి క్రీడకు పూర్తి వ్యత్యాసం ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కబడ్డి క్రీడ అభివృద్ధికి అందిస్తున్న సహకారం ప్రశంసనీయమన్నారు. దేశవ్యాప్తంగానే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా కబడ్డి క్రీడకు ఎనలేని ఆదరణ వస్తుందన్నారు. రాష్ట్రంలోని 33 జిల్లాల్లో జిల్లా కబడ్డి అసోసియేషన్‌లను ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్రంలో సూర్యాపేట జిల్లా కబడ్డి అసోసియేషన్ అగ్రస్థానంలో ఉందన్నారు. సూర్యాపేట జిల్లాలో కబడ్డి చరిత్రలో నిలిచిపోయే విధంగా మంత్రి జగదీష్‌రెడ్డి సహకారంతో జూనియర్ జాతీయ కబడ్డి పోటీలు ప్రతిష్టాత్మకంగా నిర్వహించామన్నారు. ప్రో కబడ్డి రాకతో కబడ్డి క్రీడకు పూర్వ వైభవం వచ్చిందన్నారు. మిషనరీ కార్పోరేట్ స్కూల్ సైతం కబడ్డి క్రీడపై ఆసక్తి చూపిస్తున్నాయన్నారు. రాష్ట్ర కబడ్డి అసోసియేషన్ కార్యదరి శ్గానే కాక ఇంటర్నేషనల్ కబడ్డి డైరెక్టర్‌గా కబడ్డి క్రీడను ఒలంపిక్స్‌లో చేర్చేందుకు కృషి చేస్తానన్నారు. ప్రతిభ గల క్రీడాకారులకు ఆర్థిక సహకారం అందించడమే కాకుండా ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. మహిళా క్రీడాకారులకు ఉద్యోగ అవకాశాలు తక్కువగా ఉన్నాయని, రాష్ట్ర కమిటీ అసోసియేషన్ ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంప్రదిస్తు న్నామన్నారు. గుజరాత్‌లో జరిగిన జాతీయ క్రీడల్లో రాష్ట్రం నుండి పథకాలు సాధించిన క్రీడాకారులకు ప్రభుత్వం నగదు ప్రోత్సాహకాలు అందించి క్రీడాకారులను ఘనంగా సత్కరించి ఒదన్నారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్ర కబడ్డి అసోసియేషన్ ముందంజలో ఉందన్నారు. ఈ సమావేశంలో జిల్లా కబడ్డి అసోసియేషన్ ప్రధతాన కార్యదర్శి నామా నర్సింహరావు, నల్లగొండ జిల్లా కార్యదర్శి కర్తయ్య, అంతర్జాతీయ క్రీడాకారులు మహేందర్‌రెడ్డి, నాయకులు జగన్మోహన్, పందిరి నాగిరెడ్డి, ఎస్ఎస్‌రావు, రమేష్‌బాబు, నాగిరెడ్డి, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా ఆకాశ దీపోత్సవం

**మేళ్ళచెరువు అక్టోబర్ 30 ప్రభాతవార్త** స్థానిక శ్రీఇష్టకామేశ్వరి శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో శ్రీవెంకటేశ్వరస్వామి వారి ఆలయంలో ఆదివారం కార్తీక మాసోత్సవాల కార్యక్రమాలలో భాగంగా ఆకాశ దీపోత్సవం, దీపారాధనలు, దీపపూజలు,అభిషేకములు, అర్చనలు, భజనలు, గుడిసేవలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక వెంకటేశ్వరశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, నరగిరినాదుని లక్ష్మీనర్సింహాచార్యులు, కొండారెడ్డి, నర్సింహారెడ్డి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్మికులకు సమగ్ర కేంద్ర శాసనచట్టం చేయాలి

**తిరుమలగిరి అక్టోబర్ 30 ప్రభాతవార్త**



వ్యవసాయ కార్మికులకు కేంద్ర సమగ్ర శాసన చట్టం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం తిరుమలగిరి మండలంలోని తొండగ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల 5వ సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆ యన మాట్లాడుతూ సమాజానికి ఆహారం అందిస్తూ నిత్యం అష్టకష్టాలు పడుతున్న వ్యవసాయ కార్మికులు గోడును పట్టించుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయాయ్యని విమర్శించారు. వ్యవసాయ రంగంపై ఆధారపడిన వ్యవసాయ కూలీలు దేశంలో 60 శాతం ఉన్నారని, వారి సంక్షేమాన్ని పాలకులు విస్మరిస్తున్నా రని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగంలో 50 ఏళ్లుగా కూలీగా పనిచేసిన వ్యవసాయ కార్మికులకు 50సంవత్సరాలకే పింఛన్ ఇచ్చి నెలకు రూ.5వేలు ఇవ్వాలన్నారు. భూమి లేని వ్యవసాయ కూలీలకు కూలీబంధు పథకం ప్రవేశపెట్టి రూ.లక్ష ఇవ్వాలన్నారు. ఇంటి స్థలం ఇచ్చి రూ.5 లక్షలు ఇంటి నిరామ్ణానికి మంజూరు చేయాలన్నారు. అనంతరం నూతన కమిటిని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షునిగా నీర్మాల యాకయ్య, ప్రధాన కార్యదర్శిగా వనం సోమయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పులుసు సత్యం, తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గుమ్మడవెల్లి ఉప్పలయ్య, జీఎంపిఎస్ జిల్లా అధ్యక్షులుకడెం లింగయ్య, కడారి లింగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటి సభ్యులు కడెం కుమార్, నాగేష్, యాదగిరి, రాజకుమార్, మిట్టపల్లి లక్ష్మి, సోమయ్య, సత్తయ్య, యాకయ్య, అబ్రహం, మల్లయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం అభినందనీయం: సీఐ

**హాలియా, ప్రభాతవార్త, అక్టోబర్ 30:**



అయ్యప్ప, అంజనేయస్వామి మాలలు ధరించిన భక్తులకు 40 రోజుల పాటు అన్నదానం ఏర్పాటు చేయడం అభినందనీయమని హాలియా సీఐ సురేష్‌కుమార్, అఖల భారత అయ్యప్ప సేవా సంఘం సెక్రటరీ మోహన్‌రావు అన్నారు. అదివారం హాలియాలోని సీతారామచంద్రస్వామి అలయంలో ఏర్పాటు చేసిన అన్నదానాన్ని వారు ప్రారంభించి మాట్లాడుతూ ప్రతి రోజు సుమారు 750 మంది స్వాములకు అన్నదానం చేయటం దాతల సేవా నెరతికి నిదర్శనమన్నారు. డిసెంబర్ 5వ తేదీ వరకు స్వాములకు నిత్యాన్నదానం ఉంటుందని కావున స్వాములు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఈరోజు అన్నదాతలైన నులక వెంకట్‌రెడ్డి దంపతులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఏంఈవో తరి రాము, కరుముల శ్రీనివాస్‌రెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, రామాంజిరెడ్డి, రాకేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సుదర్శ క్రియతో ఆరోగ్యం పదిలం

**- ఆర్ట్ ఆఫ్ లివింగ్ గురువు శ్రీనివాసరాజు**

**నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 30 ప్రభాతవార్త**



ఆధునిక యోగ ప్ర క్రియల్లో సుదర్శన క్రియ ఎంతో విశిష్టమైందని, దీని ద్వారా మనం ఆరోగ్యంగా జీవించవచ్చునని విజయవాడకు చెందిన ఆర్ట్ ఆఫ్ లివింగ్ గురువు దండు శ్రీనివాసరాజు అనా న్నరు. ఆదివారం స్థానిక ఎస్‌కెఎస్‌ఫంక్షన్ హాల్‌లో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రోగ్రామ్‌లో పాల్గొని మాట్లాడారు. సుదర్శన క్రియను ఆర్ట్ ఆఫ్ లివింగ్‌లో భాగంగా పండిట్ రవిశంకర్ ప్రపంచానికి పరిచయం చేసిన అరుదైన ప్రక్రియ అన్నారు. దీని వల్ల ఉత్సాహం , జ్ఞాపకశక్తి, ఆలోచనాశక్తి పెంపొందుతుందన్నారు. రోగనిరోధకశక్తి పెరిగి ఆరోగ్యం మెరుగుపడుతుందని, చెడు కొల స్ట్రాల్ తగ్గడంతోపాటు మెదడు పనితీరు మెరుగుపడుతుందన్నారు. ప్రతి ఒక్కరు సుదర్శన ప్రక్రియను ప్రారంభించి ఆరోగ్యంగా జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గురువు మేకల సందీ ప్, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు యెడవెల్లి సత్యనారాయణరెడ్డి, కొణతం సీతారాంరెడ్డి, పోరెడ్డిశ్రీరాంరెడ్డి, బట్టు మధు, రంగారెడ్డి, గుండ్రెడ్డి సైదిరెడ్డి తదితరులున్నారు.

## శ్రీవెంకటేశ్వర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక చేయూత

**హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 30 ప్రభాతవార్త**



పట్టణానికి చెందిన సమాజ సేవకుడు దగ్గుపాటి బాబూరావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా ఆదివారం అతనిని పరామరిశ్ంచి శ్రీవెంకటేశ్వర ఫౌండేషన్ హుజూర్‌నగర్ ఆధ్వర్యంలో రూ.10,000లు ఆర్థిక సహకారాన్ని అందించారు. ఈ సందర్భంగా శ్రీవెంకటేశ్వర ఫౌండేషన్ చైర్మన్ డా.రావూరి శివప్రసాద్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన దగ్గుపాటి బాబూరావు డి.ఎన్.ఆర్ ట్రస్ట్ ద్వారా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు అందిస్తూ ఇటీవల రోడ్డు ప్రమాదంలో కాలుకు తీవ్ర గాయాలపాలై డాక్టర్ల సలహా మేరకు 4 నెలల పాటు బెడ్‌రెస్ట్ తీసుకుంటుండగా విషయం తెలుసుకున్న శ్రీవెంకటేశ్వర ఫౌండేషన్ ఆధ్వర్యంలో తన వంతుగా అతని కుటుంబానికి తమ సంస్థ ద్వారా ఆర్థిక చేయూతనందించామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీవెంకటేశ్వర ఫౌండేషన్ సభ్యులు వేముల నర్సయ్య, అద్దంకి పవన్‌కుమార్ పాల్గొన్నారు.

## జోడో యాత్రకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

**నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 30 ప్రభాతవార్త**



కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ చేపట్టిన జోడో యాత్రకు ఎంపి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పిలుపుమేరకు ఆదివారం నేరేడుచర్ల నుండి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల సందీప్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో కా ంగ్రెస్ నాయకులు తాళ్ల రామకృష్ణారెడ్డి, మనోజ్, వెంకన్న, లింగయ్య, అజయ్, విజయ్, సోమయ్య, సత్యనారాయణరెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీకాంత్, రాము, పిచ్చిరెడ్డి తదితరులున్నారు.

## ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సభ్యత్వ నమోదు

**తిరుమలగిరి అక్టోబర్ 30 ప్రభాతవార్త**



మున్సిపాలిటీకేంద్రంలో ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కారయ్రక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. పాత గ్రామం, తిరుమల హిల్, ప్రగతినగర్ ప్రాంతాలలో తిరిగి గతంలో రిటైర్డ్ అయిన సారంగపాణి, పుష్పలీల, జాన్, ఎండి.సబేరాబేగంలు సభ్యత్వం తీసుకొని సంఘంలో చేరారు. ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి మందడి పద్మరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉదో్యగులకు, పెన్షనర్లకు పెండింగ్‌లో ఉన్న3 డిఏలను వెంటనే మంజూరు చేయాలని, ప్రతినెల పెన్షన్లను మొదటి తేదీలోనే విడుదల చేయాలని, హెల్త్‌కార్డ్స్ అన్ని కార్పోరేట్ ఆసప్త్రులలో అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల శాఖఅధ్యక్షుడు గొట్టిపర్తి సుదర్శన్‌రావు, ప్రధాన కార్యదర్శి భన్వరి నర్సయ్య, మాజీ కార్యదర్శి ఎట్టం రామచంద్రయ్య, రామలు తదితరుల పాల్గొన్నారు.

## ఏఐటియుసి మహాసభలను జయప్రదం చేయాలి

**హుజూర్‌నగర్ అక్టోబర్ 30 ప్రభాతవార్త**



పట్టణంలోని సీపిఐ పార్టీ కార్యాలయం నందు హుజూర్‌నగర్ ఏఐటియుసి 2వ మండల మహాసభ ఇందిరాల వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథులుగా ఏఐటియుసి జిల్లా కార్యదర్శి మేకల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ కార్మికుల సమసయ్లపై నిరంతరం పోరాటాలు నిర్వహించేది ఏఐటియుసి మాత్రమే అన్నారు. అదేవిధంగా నవంబర్‌లో జిల్లా, రాష్ట్ర మహాసభలు, డిసెంబర్ నెలలో జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని, అలాగే ఏఐటియుసి 102 ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని, అన్ని కార్మిక సంఘాలు ఆఫీసుల ముందు జెండా ఎగుర వేయాలని పిలుపునిచాచ్రు. ఈ సమావేశంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు జడశ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పాలకూరి బాబు, సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు జెటి.ప్రసాద్, కొత్తపల్లి లక్ష్మయ్య, దగ్గుబాటి సత్యానందం, వీరయ్య, వెంకన్న, ధనమూర్తి, చెనగాని సైదులు, గోపి, వీరస్వామి, శివ, ప్రదీప్ తదితరులు పాల్గొనాన్రు.

## ఉపాధి హామీ చట్ట రక్షణకై ఉద్యమించాలి

**అనంతగిరి, అక్టోబర్ 30 ప్రభాతవార్త**



అనేక పోరాటాల ఫలితంగా సాధించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలులో చిత్తశుద్ది లేదని వ్యవసాయ కార్మిక సంఘం అఖిల భారత కౌన్సిల్ సభ్యులు ముల్కలపల్లి రాములు అన్నారు. ఆ చట్ట రక్షణ కోసం కూలీలు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఆదివారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల ద్వితీయ మహాసభ గోండ్రియాల గ్రామంలో షేక్ సైదులు నగర్‌లో జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా ముల్కలపల్లి రాములు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పేదలకు ఇచ్చే ఉచిత పథకాలను రద్దు చేయాలని మోదీ పతనానిక నాంది అని ఆయన విమరిశ్ంచారు. ఉపాధి హామీ చట్టాన్ని మోదీ సర్కార్ నిర్వీర్యం చేస్తుందన్నారు. ఉపాధి హామీ చట్టంలో సంవత్సరానికి 200 రోజులు పనిదినాలు, రోజుకు రూ. 600 కూలీ ఇవావ్లని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తన ఎన్నికల వాగ్దానంలో కూలీలకు ఏ ఒక్కటి అమలు చేయలేదని వారన్నారు. రానున్న కాలంలో వ్యవసాయ కూలీల మౌళిక సమస్యలైన కూలీ, భూమి, ఉపాధి చట్ట రక్షణకై భవిష్యత్ పోరాటాలకు సిద్దం కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యకాస జిల్లా అధ్యక్షులు వెలిదె పద్మావతి, సోమపంగు జానయ్య, జుట్టుకొండ వీరయ్య, మల్లేపల్లి కోటయ్య, మన్నెం వెంకటయ్య, సురభి లక్ష్మి, కబీర్, నెల్లూరి ప్రసాద్, పఠాన్, లతీఫ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా కొల్లు సుబాబ్రావు, ప్రధాన కార్యదర్శిగా కొండమడుగుల చిన్న వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు.

## జోడో యాత్ర దేశ చరిత్రలో చారిత్రాత్మకం

**కోదాడ రూరల్, అక్టోబర్ 30 ప్రభాతవార్త**



రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర దేశ చరిత్రలో చారిత్రాత్మకంగా నిలిచిపోతుందని టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి అన్నారు. ఆదివారం పట్టణం నుండి రాహుల్ భారత్ జోడో యాత్రకు కోదాడ కాంగ్రెస్ నాయకులు భారీగా తరలివెళ్లారు. వాహనాలను ఆయన కోదాడ పట్టణ అధ్యక్షుడు వంగవీటి రామారావుతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాహుల్‌గాంధీ చేస్తున్న ఈ పాదయాత్రకు దేశవ్యాప్తంగా ప్రజలు అడుగడుగునా నీరాజనాలు పలుకుతున్నారన్నారు. రాహుల్ పాదయాత్రతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం వచ్చిందన్నారు. పాదయాత్రకు ప్రజల ఆదరణ చూస్తుంటే ప్రతిపక్షాలకు గుబులు పుడుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీని గెలిపించి రాహుల్‌గాంధీ దేశ ప్రధాని అవుతారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వరప్రసాద్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, ధనమూర్తి, కందుల కోటేశ్వరరావు, కోటిరెడ్డి, షాబుద్దీన్, కర్రి సుబ్బారావు, గంధం యాదగిరి, వెంకటరెడ్డి, కాంపాటి శ్రీను, రేవూరి వెంకటాచారి, బాల్‌రెడ్డి, బాగ్దాద్, బాజాన్, శ్రీనివాస్‌రెడ్డి, రజనీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# భారత్ జోడో యాత్రకు తరలిన కాంగ్రెస్ నాయకులు

**కోదాడ రూరల్, అక్టోబర్ 30 ప్రభాతవార్త**

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రకు మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు బయలుదేరి వెళ్లారు. ఆదివారం మండలంలోని అన్ని గ్రామాల నుండి సుమారు 20 వాహనాల్లో 300 మందికి పైగా కార్యకర్తలు, నాయకులు బయలుదేరిన ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలం నుండ కార్యకర్తలు పెద్ద ఎత్తున స్వచ్ఛంధంగా పాల్గొన్నందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈర్ల సీతారాంరెడ్డి, రేవూరి వెంకటాచారి, పిఎసిఎస్ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, పూర్ణచందర్‌రావు, సుభాష్‌రెడ్డి, అనంతరామయ్య, వేమూరి సుధాకర్, శరబయ్య, లిక్కి వెంకటయ్య, కొప్పుల శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కోదాటి అరుణ ప్రదీప్‌కు డాక్టరేట్ అవార్డు ప్రధానం

**మునగాల, అక్టోబర్ 30 ప్రభాతవార్త**



మాజీ మండల టిఆర్ఎస్ అధ్యక్షురాలు కోదాటి అరుణ ప్రదీప్‌కు సాహిత్య, సోషల్ సర్వీస్ రంగాల్లో ఆమె చేసిన కృషికి గుర్తింపుగా ఇంటర్నేషనల్ పీస్ యూనివర్సిటీ వారు ఈ నెల 29న ఊటిలో డాక్టరేట్‌ను అందజేసింది. ఈ సందర్బంగా అరుణ ప్రదీప్‌కు డాక్టరేట్ రావడం పట్ల పలువురు మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, బంధుమిత్రులు హర్షం వ్యక్తం చేశారు.

## రాష్ట్ర బహిరంగ సభకు తరలిరావాలి

**కోదాడ టౌన్, అక్టోబర్ 30 ప్రభాతవార్త**




తెలంగాణ లంబాడి సేవా సమితి ఆధ్వర్యంలో నవంబర్ 20న కోదాడ పట్టణంలో జరిగే నంగారా భేరి రాష్ట్ర బహిరంగ సభకు రాష్ట్ర వ్యాప్తంగా లంబాడాలు తరలిరావాలని తెలంగాణ లంబాడి సేవ సమితి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు భూక్యా సంజీవనాయక్, రాష్ట్ర అధ్యక్షుడు సైదులు నాయక్ పిలుపునిచ్చారు. ఆదివారం ఎంఎస్ కళాశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో బహిరంగ సభ కరపత్రాలను వారు ఆవిష్కరించి మాట్లాడారు. మా తండాలో మా రాజ్యం స్థాపించాలనే నినాదంతో రాష్ట్రస్థాయిలో భారీ బహిరంగ సభ కోదాడలో నిర్వహిస్తున్నామన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన చట్టాలు అమలు చేయాలని, 317 జీవోను సవరించి జీవో నెంబర్ 3ను పునరుద్దరించాలన్నారు. గిరిజన తండా పంచాయితీలను రెవిన్యూ పంచాయితీలుగా గుర్తించాలన్నారు. పేద గిరిజనులకు ఐదెకరాల భూమిని పంపిణీ చేయాలని, గిరిజన బంధును ప్రకటించాలని, ఫిబ్రవరి 15న సేవాలాల్ జన్మదినాన్ని ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలో రాష్ట్ర సభలో చర్చించి సమస్యలపై పోరాడేందుకు కార్యాచరణ సిద్దం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ కళాశాల కరస్పాండెంట్ పందిరి నాగిరెడ్డి, పందిరి ఫౌండేషన్ గౌరవ సలహాదారులు ఎస్ఎస్‌రావు, శాంతినగర్ మాజీ ఎంపిటిసి అఫ్జల్, నాయకులు మాతృనాయక్, పీకానాయక్, కృష్ణచైతన్య, రమేష్‌నాయక్, హరిచందన్‌నాయక్, స్వాతిభాయ్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్నదాన కార్యక్రమం ప్రారంభం

**కోదాడ టౌన్, అక్టోబర్ 30 ప్రభాతవార్త** పట్టణంలోని హుజూర్‌నగర్ రోడ్డులో గల శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో అనన్దాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు రేపాల ప్రసాదరావు మాట్లాడుతూ జనవరి 10వ తేదీ వరకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. సుమారు 75 రోజులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, ప్రతి రోజు మద్యాహ్నం 12 గంటలకు అన్నదాన కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు. ప్రతి అయ్యప్ప భక్తుడు అన్నదాన కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. మొదటి రోజు సుమారు 500 మంది అయ్యప్ప భక్తులకు అన్నదానం నిర్వహించామని తెలిపారు. ప్రతి సంవత్సరం మొదటి రోజు ఇమ్మడి అనంత సూర్యప్రకాష్‌రావు జ్ఞాపకార్థం వారి ధర్మపత్ని సీతమ్మ, కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అయ్యప్ప స్వామి ఆలయంలో 30 గోమాతలను పెంచుతున్నామని, వారి పోషణార్థం ఎవరైనా పశుగ్రాసం, ధనరూపేనా ఇవ్వవచ్చన్నారు.

## సీనియర్ విద్యార్థులు మార్గదర్శకంగా నిలవాలి

**మునగాల, అక్టోబర్ 30 ప్రభాతవార్త**



సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు మార్గదర్శకంగా నిలవాలని ఎంఎస్ విద్యాసంస్థల చైర్మన్ పందిరి నాగిరెడ్డి, ఈవిరెడ్డి విద్యా సంస్థల చైర్మన్ ఎస్ఎస్‌రావు అన్నారు. మండలంలోని ఆకుపాముల పరిధిలోని తెలంగాణ గిరిజన బాలికల గురుకుల డిగ్రీ కళాశాలలో డిగ్రీ ప్రథమ సంవత్సరం విద్యార్థినిలకు ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థినిలుచే ఏర్పాటు చేసిన ఫ్రెషర్స్‌డే పార్టీ వేడుకల్లో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఎంచుకుని క్రమశిక్షణ, పట్టుదలతో చదివి ఆ లక్ష్యాన్ని సాధించాలన్నారు. విద్యార్థులు విద్యతో పాటు సామాజిక స్పృహ కలిగి ఉండాలన్నారు.

## క్రీడాకారులకు స్పోర్ట్స్ డ్రెస్ పంపిణీ

**నడిగూడెం, అక్టోబర్ 30 ప్రభాతవార్త**



స్థానికంగా ఆదివారం క్రీడాకారులకు స్పోర్ట్స్ దుస్తులను మండల గౌడ సంఘం అధ్యక్షుడు కాసాని వెంకటనారాయణగౌడ్ పంపిణీ చేశారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు గాను ఆయన ముందుకు వచ్చి విరాళంగా దుస్తులను అందజేశారు. ఈ సందరభ్ంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడల్లో రాణించి గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తేవాలన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తన వంతు సహకారం అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సతీష్, పల్లపు నాగేశ్వరరావు, సుధీర్, నాగరాజు, గోపాల్, శ్రీను, యల్లయ్య, వికాస్, గోపి, వీరాచారి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కల్యాణోత్సవం

**రాజాపేట, అక్టోబర్ 30 ప్రభాతవార్త** మండల కేంద్రమైన రాజపేటలో మహిమాన్విత, ఇలవేల్పు అయిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం మఠం లో ఆదివారం శ్రీ స్వామివారి కల్యాణోత్సవం అత్యంత భక్తి శ్రద్ధలతో, శాస్త్రోక్తంగా, సాంప్రదాయబద్ధంగా, ఘనంగా జరిగింది. ఆలయ అర్చకులు వంశపారంపర్యకులు సత్యనారాయణ దాస్ మహన్త్, రామేశ్వర్ దాస్ , బిర్రు శ్రీనివాసు దంపతులు కళ్యాణంలో పాల్గొన్నారు. అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద శర్మ శ్రీ స్వామివారి కళ్యాణ తంతును నిర్వహించారు. మొదటగా గణపతి పూజ జరిపారు. అభిషేకాలు, జన్యోపవేతం, జీలకర్ర బెల్లం, మాంగల్య ధారణ తలంబ్రాల సమర్పణ ప్రత్యేక ఘట్టాలను భక్తుల జయ జయ ద్వానాల మధ్య జరిగింది. అనంతరం తీర్థప్రసాద వితరణ అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జన్మ ధన్యం అయిందన్నారు. సత్యనారాయణ దాస్ మహన్త్ భక్తులకు ఆశీర్వచనం చేశారు. వడిబియ్యం సమర్పణ



కార్యక్రమం నిర్వహించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సత్యనారాయణ దాస్ తెలిపారు. కార్యక్రమం సందర్భంగా శ్రీ స్వామివారి



నామస్మరణతో మార్మోగింది. రాజపేట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల రమేష్ సత్యనారాయణ దాస్ ను శాలువాతో సత్కరించి ఆశీర్వచనం పొందారు. కార్యక్రమం సందర్భంగా ఆలయానికి ప్రత్యేకంగా రంగులు వేసి ముస్తాబు చేశారు.

## భారత దేశాభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుంది



**చింతపల్లి అక్టోబర్ 30 ప్రభాతవార్త** భారత దేశాభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుం దని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. ఆదివారం కాశ్మీర్ నుండి నేటి భావి భారత ప్రధాని రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర కర్ణాకట, తమిళనాడు రాష్ట్రాల మీదుగా మహబూబ్‌నగర్- జడ్చర్లకు పాదయాత్ర చేరుకోగా దేవరకొండ నియోజకవర్గం నుండి మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున జోడోయాత్రకు సంఘీభావం తెలిపారు. ప్రజా సంక్షేమం, రైతు సంక్షేమం కోసం చేపట్టే భారత్ జోడో యాత్రకు వేలాదిగా నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి వారికి స్వాగతం పలుకుతున్నారన్నారు. 2024లో కాబోయే భారత ప్రధాని రాహుల్‌గాంధీ అని, వారి అడుగు జాడల్లో ప్రతి ఒక్కరు ముందుకు వెళ్లాలన్నారు. దేశ అభివృద్ధి కోసం, రైతాంగ అభివృద్ధి కోసం చేపట్టే ఈ పాదయాత్రకు ఎంతో స్పందన ఉందన్నారు. లక్షలాది ప్రజలు వారి వెంట నడుస్తూ సమస్యలను ఏకరువు పెడుతున్నారన్నారు. ప్రతి ఒక్కరు వారితో అడుగులు వేస్తూ యాత్రను విజయవంతం చేయాలని పేర్కొన్నారు. వీరి వెంట తరలి వెళ్లిన వారిలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు ఎండి.సిరాజ్‌ఖాన్, తీదేడు సర్పంచ్ కాయితి జితేందర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల గోవర్ధన్, బ్లాక్ కాం గ్రెస్ అధ్యక్షుడు వెంకట నర్సింహారావు, దాసరి శ్రీనివాస్ యాదవ్, దొంతం వెంకట నర్సింహారెడ్డి, గడ్డం పురు షోత్త ంరెడ్డి, అంగిరేకుల నాగభూషణం, ముచ్చర్ల యాదగిరి, దొంతం సంజీవరెడ్డి, అంగిరేకుల జగదీష్, జంగయ్యగౌడ్, కునుకుంట్ల శేఖర్‌గౌడ్, గుండ్లపల్లి నర్సిరెడ్డితో పాటు పలువురు ముఖ్య నాయకులు తదితరులు పాదయాత్రకు సంఘీభావం తెలిపారు.

## మునుగోడులో కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిదే విజయం

**- ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి**

**చింతపల్లి అక్టోబర్ 30 ప్రభాతవార్త**



మునుగోడు ఉప ఎన్నికలో విజయం సాధించేది కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అని ఇ బ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఉప ఎని న్నికలలో భాగంగా యరగండ్లపల్లి, ఆజలాపురం గ్రామాల లో ముమ్మరంగా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఓటర్ల నాడిని పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలోమాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ చేపట్టిన అభివృద్ధి ఫలాలే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని గెలిపిస్తాయన్నారు.ఓటర్లు మునుగోడులో ఎవరి ఓటు వేయాలనే విషయాన్ని ముందుగానే తమ మనుసులో నిర్ణయించుకున్నారన్నారు. అభివృద్ధి చేసే నాయకులకే ఓట్లు అందించాలని, వృద్ధులు, మహిళలు, యువకులు నిర్ణయించుకున్నారన్నారు. ప్రజా సంక్షేమ ం, ప్రాంత అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాటుపడే వారికే ఓట్లు వేయాలన్నారు. బిజెపి, కాంగ్రెస్ నాయకులు ఎన్ని కుయుక్తులు పన్నినా ఓటర్లు తమ నిర్ణయాలను మార్చుకోలేరని, కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి వైపు మొగ్గు చూపుతున్నారన్నారు. తెలంగాణ రా ష్ట్ర ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి పథకాలే మునుగోడు విజయానికి సోపానాలన్నారు. వేలాది కోట్లకు అమ్ముడుబోయిన రాజగోపాల్‌రెడ్డిని ప్రజలు ఛీదరించుకుంటున్నారన్నారు. డబ్బు, మద్యంతో ఓటర్లను కొనుగోలు చేయాలని చూడటం హేయమైన చర్య అన్నారు. ఒకసారి ఓటు వేసి గెలిపించిన ప్రజలు సేవ చేయలేని వారిని మళ్లీ ఎలా ఓట్లు వేసి గెలిపిస్తారన్నారు. నేడు చండూరులో జరిగిన బహిరంగ సభ కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి విజయానికి నిదర్శనమనా న్నరు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి కర్నాటి రమేష్, మాల్ మార్కెట్ కమిటి చైర్మన్ దంటు జగదీశ్వర్, కె.శివ, యాచారం జడ్‌పిటిసి చిన్నోళ్ల జంగమయ్య యాదయ్య, పిఏసిఎస్ చైర్మన్ కోటిరెడ్డి రాజేందర్‌రెడ్డి, తలారి మల్లేష్, మండలి గోపాల్, కె.రమేష్, జంగయ్య, రాములు, పలువురు నాయకులు ఉన్నారు.

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

**మఠంపల్లి అక్టోబర్ 30 ప్రభాతవార్త** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలోని శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహ స్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణ తంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట ్టపల్లిరావు, కార్యనిర్వహ ణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణ చార్యులు, లక్ష్మీనర్సిం హమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అండాలు మృతికి మాజీ ఎమ్మెల్యే వేముల నివాళి



**చిట్యాల రూరల్, అక్టోబర్ 30 ప్రభాతవార్త** మండల పరిధిలోని వెలిమినేడు గ్రామానికి చెందిన తాటికొండ అండాలు అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే, ఉద్దీపన చైర్మన్ వేముల వీరేశం ఆదవారం మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతి తెలిపి రూ. 5 వేల నగదును ఆర్థిక సహాయంగా అందజేశారు. ఆయన వెంట టిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు కాటం వెంకటేశం, సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ పాపయ్య, టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కాటం సత్తయ్య, ప్రధాన కార్యదర్శి అంజిరెడ్డి, దేవాలయ మాజీ చైర్మన్ గోలి గణేష్, నాయకులు బట్టు అయిలేష్ యాదవ్, అంతటి నర్సింహ, అంశాల సత్యనారాయణ, దేశబోయిన మల్లేష్, వీరమల్ల మల్లేష్, దేశబోయిన లింగస్వామి, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## సత్యం మృతికి సిపిఎం నాయకుల నివాళి



**చిట్యాల రూరల్, అక్టోబర్ 30 ప్రభాతవార్త** మండలంలోని నేరెడ గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ లొడంగి సత్యం(43) అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్యలు ఆదివారం మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతి, సంతాపాన్ని తెలిపారు. ఉపసర్పంచ్‌గా ఆయన గ్రామానికి చేసిన సేవలను కొనియాడారు. వారి వెంట సిపిఎం మండల నాయకులు కల్లూరి కుమారస్వామి, కందగట్ల గణేష్, మాజీ సర్పంచ్ వడ్డేపల్లి ఎల్లయ్య, కల్లూరి లక్ష్మయ్య, శత్రజ్ఞ, అంజయ్య, భిక్షం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలను బెదిరింపులకు గురి చేయడం సరికాదు

**చిట్యాల రూరల్, అక్టోబర్ 30 ప్రభాతవార్త**



మునుగోడు ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థికి ఓటు వేయకపోతే ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఆపేస్తామని ప్రజలను బెదిరింపులకు గురి చేయడం సరికాదని బిజెపి రా ష్ట్ర నాయకులు శేపూరి రవీందర్, జిల్లా నాయకులు పల్లపు బుద్దుడు పేర్కొన్నారు. ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం నియోజకవర్గ పరిధిలోని చొల్లేడు గ్రామంలో గడప గడపకు బిజెపి ప్రచార కార్యక్రమంలో పాల్గొని బిజెపి అభ్యర్థి రాజగోపాల్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో ఆదుకున్న ఆపద్బాంధవుడు రాజగోపాల్‌రెడ్డి అని, ఎవరెన్ని బెదిరింపులకు, ప్రలోభాలకు గురి చేసినా రాజగోపాల్‌రెడ్డి వెంటే ఉంటామని ఈ సందర్భంగా ప్రజలు హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. తెలంగాణ సంపద ఎవడబ్బ సొత్తు కాదని తెలంగాణ మనందరిదని, ఎవరెన్ని చెప్పినా చొల్లేడు ప్రజలు మోసపోరన్నారు. గ్రామ ప్రజలు భారీ స్వాగతం పలికి తమ మద్దతు తెలపడం సంతోషంగా ఉందన్నారు. గ్రామ ప్రజల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని, వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇమ్మడి విజయ్, రావుల వెంకన్న, నరేందర్, కృష్ణ, గంజి తులసిదాస్, కోరబోయిన లింగస్వామి, పాలకూరి వెంకన్న, పల్లపు వెంకటేష్, ఈదుల ప్రవీణ్, అమరోజు సందీప్, నవీన్, బొమ్మకంటి రాము, ఉయ్యాల లింగస్వామి, చేపూరి శ్రీను, మహేష్, నరసింహ, జగన్, శ్రీను, రామారావు, వెంకట్, సురేష్, రాము, తదితరులు పాల్గొన్నారు.

## పత్తికి గిట్టుబాటు ధర కల్పించాలి

**నడిగూడెం, అక్టోబర్ 30 ప్రభాతవార్త** అధిక వర్షాలు, వాతావరణంలో మార్పు ఫలితంగా పత్తి దిగుబడి తగ్గి రైతులు నష్టపోయిన నేపథ్యంలో పత్తికి గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మండల బిజెపి అధ్యక్షుడు దున్నా సతీష్ కోరారు. క్వింటాలుకు రూ. 10 వేల నుండి రూ. 15 వేల వరకు గిట్టుబాటు ధర ఇవ్వాలన్నారు. వేల రూపాయలు పెట్టుబడి పెట్టి పత్తి సాగు చేసిన రైతులు అధిక వర్షాలు, తెగుళ్లతో దిగుబడి తగ్గి నష్టపోయారన్నారు. పెట్టిన పెట్టుబడి పూడక అప్పుల పాలైనందున గిట్టుబాటు ధర కల్పించి రైతాంగాన్ని ఆదుకోవాలన్నారు. జరిగిన నష్టాన్ని అంచనా వేసి పరిహారం చెల్లించాలని కోరారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యం

**-జోడో యాత్రకు భారీగా తరలివెళ్లిన పార్టీ శ్రేణులు**

**-కాంగ్రెస్ మునిస్పల్ ఫ్లోర్‌లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్)**

**మిర్యాలగూడ క్రైం, అక్టోబర్ 30 ప్రభాతవార్త**



కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యమంగా ముందుకు సాగుతున్నామని కాంగ్రెస్ పార్టీ మున్సిపల్‌ఫ్లోర్‌లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు. జడ చ్చర్ల టూషాద్‌నగర్ వరకు రాహుల్‌గాంధీ కొనసాగించే జోడోయాత్రకు అదివారం బిఎల్ఆర్ అధ్వర్యంలో పట్టణంలో భారీ ర్యాలీ చేపట్టిన అనంతరం 100 వాహనాల్లో యాత్రకు పార్టీ శ్రేణులు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పార్టీ నాయకత్వం పిలుపు మేరకు ఈ ప్రాంతం నుంచి ఏ కార్యక్రమానైనా విజయవంతం చేస్తున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజల ముందు ఉంచడమే దేశ భవిష్యత్ దిశా నిర్ధేశం దిశగా జోడో యాత్ర జరుగుతుందన్నారు.పాలక ప్రభుత్వాలు ఏక పక్ష విధానాలను ప్రజలు గుర్తించాలని కోరారు. ఎన్నికల నుంచి మొదలుకుని అన్ని వ్యవస్థలపై ప్రభావం చూపుతున్న పాలనపై ప్రజలు ఓట్ల రూపంలో బుద్ది చెపాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్ముడబోయిన అర్జున్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అజారుద్దీన్, కౌనిస్లర్లు జానిపాష, దేశిడి శేఖర్‌రెడ్డి, ఎంపిటిసిలఫోరం జిల్లా ప్రధానకార్యదర్శి బెజ్జం సాయి, మోయిస్, నాగరాజు, సిద్దూనాయక్, అవుల దేవేందర్‌రెడ్డి, సారెడ్డి శంకర్‌రెడ్డి, సిద్దూనాయక్, నాగరాజుయాదవ్, పాతకోటి సుధాకర్, బొద్దు నరేష్‌యాదవ్, విక్రమ్(పల్లీ), చల్లా లింగయ్యయాదవ్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణే కాంగ్రెస్ లక్ష్యం

**-పట్టణ కాంగ్రెస్ వరి కింగ్ ప్రెసిడెంట్ సలీం**

**మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 30 ప్రభాతవార్త**



ప్రజాస్వామ్య పరిరక్షణే కాంగ్రెస్ లక్ష్యంగా భారత్ జోడో యాత్ర సాగుతుందని పట్టణ కాంగ్రెస్ వరి కింగ్ ప్రెసిడెంట్ ఎంఎ సలీం తెలిపారు. రాహులుగాంధీ చేపడుతున్న జోడోయాత్రలో పాల్గొని అయనను కలిసి తెలంగాణ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ వెనుకబడేందుకు నాయకత్వ లోపాలే కారణమన్న విషయాన్ని అయన దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. రాజ్యాంగ సంస్థలను విధ్వంసం చేస్తున్న దుష్టశక్తులకు కాంగ్రెస్ పార్టీ సరైన సమాధానం ఇస్తుందన్నారు. విభజన సిద్దాంతంలో పాలన చేస్తున్న ప్రభుత్వాలకు ప్రజలే సరైన గుణపాఠం చెపుతారన్నారు. దేశ ఐక్యత కోసం చేపట్టిన భారత్ జోడో యాత్రను అన్ని వర్గాల ప్రజలు విజయవంతం చేయాలన్నారు. అనంతరం ఎఐసిసి జనరల్ సెక్రటరీ కెసి వేణుగోపాల్, సలహాదారులు కొప్పుల రాజు, తెలంగాణ వ్యవహారాల ఇంచార్జ్ మాణిక్యతాగూర్‌లను కలిసి విజ్ఞప్తి చేసినట్లు చెపారు. అయన వెంట ముత్తినేని వీరయ్య, వెంకటేష్‌గౌడ్, అరీఫ్‌లున్నారు.

## మెస్ చార్జీలు పెంచాలి

**త్రిపురారం, అక్టోబర్ 30 ప్రభాతవార్త** సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థిని విద్యార్థులకు కాస్మొటిక్, మెస్‌చార్జీలు పెంచాలని ఎస్ఎఫ్ఐ సాగర్ నియోజకవర్గ కార్యదర్శి కోరే రమేష్ అన్నారు. అదివారం మండలకేంద్రంలోని ఎస్‌సి,బిసి హాస్టళ్లను సందర్శించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అయన మాటాడుతూ ఎస్‌సి వసతి గృహానికి రెగ్యూలర్ సంక్షేమాధికారి లేకపోవడంతో విద్యార్థులు పలు ఇబ్బందులుపడుతున్నారన్నారు. నిత్యావసర సరుకులకు ధరలు పెరడడంతో ప్రస్తుతం అందిస్తున్న మెస్ బిల్లులకు అనుకూలంగా సరైన పోష్టికాహారం అందడం లేదన్నారు. అయన వెంట సాయి, సంపత్, అశోక్‌కుమార్, అజయ్, జగదీష్, శివప్రసాద్‌లున్నారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ

**త్రిపురారం, అక్టోబర్ 30 ప్రభాతవార్త** మండలకేంద్రంలో మృతి చెందిన తేలుకుంట సుశీలమ్మ, మట్టమ్మ కుటుంబాలను అదివారం టిఆర్ఎస్ జిల్లా నాయకులు మర్ల చంద్రారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా మృతదేహాలపై పూలదండలు వేసి నివాళులర్పించారు. అయన వెంట జంగిలి రామలి ంగంలునా న్నరు.

# ఓటు అనే ఆయుధాన్ని సమర్ధవంతంగా ఉపయోగించాలి

**దేశ గౌరవాన్ని కాపాడే నాయకులు కావాలి**

**ఒళ్లు మరచి ఓటేస్తే ఇల్లు కాలిపోతుంది**

**బిఆర్ఎస్‌కు పునాధి రాయి మునుగోడు నుండే మొదలవ్వాలి**

**గత 20 ఏళ్లలో జగదీష్‌రెడ్డి లేకుండా ఏ సభలో మాట్లాడలేదు**

**ఎనిమిదేళ్లలో జరిగిన అభివృద్ధిని తెలంగాణ ప్రజలు మరువరు**

**ఆర్ఎస్ఎస్ నాయకులు చంచల్‌గూడ జైలులో ఉన్నారు**

**మునుగోడు, అక్టోబర్ 30 ప్రభాతవార్త**





ఓటు అనే ఆయుధాన్ని సమర్ధవంతంగా ఉపయోగించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పేర్కొన్నారు. ఆదివారం నియోజకవర్గంలోని చండూరు బంగారిగడ్డలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ దేశగౌరవాన్ని కాపాడే నాయకులు కావాలని, నన్ను పక్కకు జరపాలని చూస్తున్నారన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని కూలదోసే కుట్రలో భాగంగా ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు వచ్చిన ఆర్ఎస్ఎస్ నాయకులు చంచల్‌గూడ జైలులో ఉన్నారన్నారు. మునుగోడు నియోజకవర్గానికి కావాల్సిన మౌళిక వసతులను 15 రోజుల్లో ప్రారంభిస్తానని, గత ఎనిమిది సంవత్సరాల కాలంలో జరిగిన తెలంగాణ అభివృద్ధిని ప్రజలు మరవద్దని, ఒళ్లు మరచి ఓటేస్తే ఇల్లు కాలిపోతుందని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో సిద్దిపేట తనకు అండగా ఉందని, అదే రీతిలో బిఆర్ఎస్ ఏర్పాటులో మునుగోడు ప్రజలు కూడా అండగా ఉంటారని ఆశిస్తున్నానన్నారు. బిఆర్ఎస్ ఏర్పాటుకు పునాధి రాయి మునుగోడు నుండే మొదలవ్వాలన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్ధి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తే మునుగోడును గుండెల్లో పెట్టుకుని చూసుకుంటానన్నారు. మునుగోడు ఉప ఎన్నిక అవసరం లేకుండానే వచ్చిందని, ఈ ఉప ఎన్నిక ఫలితం ఎప్పుడో తేల్చేశారని కూడా తెలుసునన్నారు. నేను కొత్తగా చెప్పడానికి ఏమీ లేదన్నారు. ఎన్నికలు రాగానే ఏదో మాయరోగం వస్తుందని, కొందరు గజం ఎత్తున గాల్లోనే నడుస్తున్నారని, విచిత్ర వేషధారణలు, అనేక పార్టీలు వస్తాయన్నారు. ఓటు అనేది మన తలరాత రాసుకునే గొప్ప ఆయుధమని చాలా జాగ్రత్తగా ఆలోచించి వేయాలన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఏమి జరుగుతుందో మనసు విప్పి ఆలోచించాలని, కరిచే పామును మెడలో వేసుకుంటామా అని అన్నారు. దేశంలో చైతన్యం రానంత వరకు దురా మ్మర్గ రాజకీయాలు కొనసాగుతాయని, దోపిడిదారులు మాయమాటలు చెప్పి మోసం చేస్తారన్నారు. మునుగోడులో టిఆర్ఎస్ విజయం ఎప్పుడో ఖాయమైందన్నారు. న్యాయం, ధర్మం ఏమిటో ప్రజలందరికీ తెలుసునని ప్రజలు మాత్రం గొప్పగా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు. ఓటు అనే ఆయుధాన్ని సమర్ధవంతంగా ఉపయోగించాలని, ఓటు అనే ఆయుధాన్ని ఆలోచించి వాడితే అభివృద్ధి జరుగుతుందన్నారు. ఢిల్లీ బ్రోకర్లు తెలంగాణకు వచ్చి నలుగురు ఎమ్మెల్యేలకు కోట్లాది రూపాయలను ఆఫర్ చేసి కొనుగోలు చేయాలని చూశారని, నిఖార్సైన తెలంగాణ బిడ్డలతు న్యాయం వైపు నిలబడ్డారన్నారు. ఇదీ చైతన్యమంటే అన్నారు. రాజకీయాల్లో వందల కోట్ల రూపాయలను కూడా గడ్డి పోచతో సమానమంటూ ఈ ఎమ్మెల్యేలు అందరికీ ఆదర్శంగా నిలిచారన్నారు. ఇంకా మోదీకి ఏం కావాలని ఇంత దుర్మార్గం, అరాచకానికి పాల్పడుతున్నాడని ప్రశ్నించారు. చేనేత కార్మికులు బిజెపికి గట్టి బుద్ది చెప్పాలన్నారు. చేనేతపై జీఎస్టీని రద్దు చేసేంత వరకు అలుపెరగని పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు. దేశంలో 24 గంటల కరెంట్‌ను అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనన్నారు. కేంద్రం అవలంభిస్తున్న నిరంకుశ విధానాలను ఎండగట్టాలన్నారు. డిస్కంలను కూడా ప్రైవేట్ చేసే ఆలోచనను మనం ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించేది లేదన్నారు. కెసిఆర్ గట్టిగా మాట్లాడుతున్నాడని బిజెపి భయపడి తెలంగాణ శాసనసభ్యులను కొని కెసిఆర్‌ను ఇబ్బందులు పెట్టాలని కేంద్రం కుట్రలు చేస్తుందన్నారు. కార్పోరేట్ గద్దలకు వ్యవసాయాన్ని అప్పజెప్పాలని బిజెపి పెద్ద కుట్ర చేస్తుందన్నారు. నల్లగొండ జిల్లా ఫ్లోరైడ్ సమస్యకు ఎవరూ పరిష్కారం చూపెట్టలేదన్నారు. ఆనాడు నేను ఫ్లోరైడ్ ప్రాంతాల్లో తిరిగినా, కన్నీళ్లు పెట్టుకున్నానని, స్వయంగా ఫ్లోరైడ్‌పై పాట రాసి చైతన్యం తెచ్చానన్నారు. ఫ్లోరైడ్ భూతాన్ని తరిమివేశామన్నారు. అందుకే ఆలోచన చేసి ఓటెయ్యాలన్నారు. దేశాన్ని మార్చేందుకు టిఆర్ఎస్ పుట్టుకొచ్చిందన్నారు. మునుగోడులో ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రతి ఎకరాకు నీళ్లు ఇస్తామన్నారు. ప్రభాకర్‌రెడ్డి గెలుపుతో మునుగోడు అభివృద్ధి మలుపు తిరుగుతుందన్నారు. ఆసుపత్రులను ఏర్పాటు చేస్తామని, రోడ్లు అభివృద్ధి అవుతాయన్నారు. గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను పెంచి కేంద్రం సామాన్యుల జీవితాలను ఛిద్రం చేసిందన్నారు. ప్రజాస్వామ్య ప్రభుత్వాలను కూలదోస్తున్న మోదీకి గుణపాఠం చెప్పాలని, ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్‌పరం చేస్తున్న కేంద్రాన్ని బండకేసి కొట్టాలన్నారు. కత్తిని ఒకరి చేతిలో పెట్టి మరొకరిని యుద్దం చేయమంటే ఎలా అని, ప్రజాకంతక బిజెపిని నరికి పాతరేయాలన్నారు. రైతు బంధు, రైతు భీమా పథకాలు వ్యవసాయాన్ని పండుగలా చేశాయన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ఉచితాలు ఆపాలంటూ బిజెపి కొత్త రాగం అందుకుందన్నారు. రూ. 14 లక్షల కోట్లు కార్పోరేట్ గద్దలకు మోదీ మాఫీ చేశారన్నారు. మరి మేము రైతులకు ఇచ్చే రైతుబంధు ఎందుకు ఇవ్వవద్దో చెప్పాలన్నారు. ఎమ్మెల్యేల ప్రలోభాల వ్యవహారంలో అడ్డంగా దొరికిన దొంగలు చంచల్‌గూడ జైలులో ఉన్నారన్నారు. ఒక బుద్ది లేని వ్యక్తి తడి బట్టలతో ప్రమాణం అంటున్నాడని ఇంతకన్నా దుర్మార్గం ఉంటుందా అని ఇటువంటి వాళ్లను తన్ని -తరిమివేయాలన్నారు. మతోన్మాద పార్టీలను తరిమికొట్టాలన్నారు. బలవంతంగా రుద్దిన మునుగోడు ఎన్నికల్లో బిజెపిని చెప్పుతో కొట్టేలా తీర్పు ఇవ్వాలన్నారు. గత 20 ఏళ్లలో మంత్రి జగదీష్‌రెడ్డి లేకుండా నేను ఏ సభలో మాట్లాడలేదని, ఏమి తప్పు చేశాడని జగదీష్‌రెడ్డి ఎందుకు ప్రచారంలో లేకుండా చేశారో అర్థం కావడం లేదన్నారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కూనంనేని సాంబశివరావు, జూలకంటి రంగారెడ్డి, నెల్లికంటి సత్యం, కంచర్ల భూపాల్‌రెడ్డి, గాదరి కిషోర్‌కుమార్, తక్కెళ్లపల్లి రవీందర్ బడుగుల లింగయ్యయాదవ్, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు పైలెట్ రోహిత్‌రెడ్డి, గువ్వల బాలరాజు, హర్షవర్ధన్‌రెడ్డి, రేగా కాంతారావు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ యాదిలో శివన్నగూడ అంశాల స్వామి కన్నీటి గాథ




**మర్రిగూడ, అక్టోబర్ 30 ప్రభాతవార్త** మర్రిగూడ మండలం ఫ్లోరైడ్ ప్రాంతంగా ఉన్న గ్రామాలన్నింటిని ఫ్లోరైడ్ రహిత ప్రాంతంగా తీర్చిదిద్దింది తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు తరువాతనేనని సిఎం కెసిఆర్ ఉద్ఘాటించారు. ఆదివారం చండూరు బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ గత బిజెపి ప్రధాన మంత్రి వాజ్‌పేయి హయాంలో ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ కంచుకట్ల సుభాష్ ఫ్లోరైడ్ రహిత ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు గల్లీ నుండి ఢిల్లీ దాక ఉద్యమాలు చేసినప్పటికీ కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాక ముందు కూడా బిజెపి ప్రభుత్వం సమస్యను పరిష్కరించేందుకు గుర్తెరిగిన దాఖలాలు లేవన్నారు. శివన్నగూడ గ్రామంలోని అంశాలస్వామి పుట్టు ఫ్లోరైడ్‌తో ఎముకలు వంగి అతి ధీనావస్థలో ఉండి కూడా ప్రధాన మంత్రి వాజ్‌పేయి హయాంలో ఢిల్లీలో పడుకోబెట్టినప్పటికీ ఈ ప్రాంత ప్రజలకు న్యాయం చేయలేదన్నారు. కాగా గత ఎనిమిదేళ్లుగా మోదీ ప్రభుత్వంలో కూడా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడంలో వెనుకంజలోనే ఉందన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కెసిఆర్ మర్రిగూడ మండంలో అంశాలస్వామి దీన పరిస్థితిని చూసి కన్నీటి పర్యంతమైనట్లు ఆయన తెలిపారు. ఉమ్మడి రాష్ట్రం నుండి తెలంగాణ ఏర్పడిన అనంతరం ఫ్లోరైడ్ సమస్యను తీర్చిదిద్దేందుకే తాను నడుం బిగించానని ఆయన సభలో మాట్లాడారు. అందులో భాగంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం ఏ ఆడబిడ్డ బిందె తీసుకుని వీధుల్లోకి వెళ్లకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో మిషన్ భగీరథ పథకాన్ని తీసుకువచ్చినట్లు తాగు నీటి సమస్య తీర్చినట్లు తెలిపారు . ఫ్లోరైడ్ సమస్యతో కొన్ని దశాబ్దాలుగా భాదపడుతున్న మునుగోడు నియోజకవర్గానికి శాశ్వత పరిష్కారం చూపేందుకు చర్లగూడ ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపట్టినట్లు తెలిపారు. లక్షల ఎకరాలకు సాగు నీరు అందించే విధంగా చర్లగూడ రిజర్వాయర్ ద్వారా ఫ్లోరైడ్ రహిత ప్రాంతంగా తీర్చిదిద్దిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిదేనని ఆయన అన్నారు. నాడు ఉద్యమ సమయంలో మర్రిగూడలో శివన్నగూడ ఫ్లోరైడ్ భాదితుడు అంశాల స్వామిని చూసి కన్నీటి పర్యంతమైనట్లు తెలిపారు. ఇప్పటికి కూడా మునుగోడు అభివృద్ధి చేయడానికి టిఆర్ఎస్ ప్రభుత్వం అడుగడుగునా కట్టుబడి ఉందన్నారు. మాజీ రాజగోపాల్‌రెడ్డి కనీసం ప్రజలకు కనిపించిన దాఖలాలు లేవన్నారు. కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి మాత్రం ప్రతి గ్రామ ప్రజలకు అన్ని విధాలుగా అందుబాటులో ఉంటూ సేవలందించేటటువంటి ప్రభాకర్‌రెడ్డిని గెలిపించేందుకు ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు.

## జాతీయ అవార్డుకు మర్రిచెట్టు తండా సర్పంచ్ ఎంపిక

**దేవరకొండ అక్టోబర్ 30 ప్రభాతవార్త**



దేవరకొండ మండల పరిధిలో ఉన్న మర్రిచెట్టు తండా గ్రామ సర్పంచ్ నేనావత్ శ్రీను నాయక్ ఉత్తమ సర్పంచ్ జాతీయ అవార్డుకు ఎంపికయ్యారు, ఆదివారం హైదరాబాదులోని నాచారం డివిజన్ భవాని నగర్ లో ఉన్న బహుజన సాహిత్య అకాడమీ జాతీయ కార్యాలయంలో చైర్మన్ నల్ల రాధాకృష్ణ చేతుల మీదుగా ఎంపికైన ఆహ్వాన పత్రాన్ని ఆయన అందుకున్నారు , అనంతరం సర్పంచ్ శ్రీను నాయక్ మాట్లాడుతూ దేవరకొండ శాసనసభ్యులు రామవత్ రవీంద్ర కుమార్ సహకారంతోనే గ్రామంలో మరుగుదిడ్ల నిర్మాణం, ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు, తడి చెత్త పొడి చెత్త సేకరించి వర్మి కంపోస్ట్ ఎరువు తయారు చేయడం, సిసి రోడ్ల నిర్మాణం, పల్లె ప్రకృతి వనం, హరితహారం మొదలగు పనులను 100% పూర్తిచేసి అభివృద్ధి సాధించినందువలనే బహుజన సాహిత్య అకాడమీ జాతీయ సంస్థ వారు మర్రిచెట్టు తండా గ్రామ పంచాయతీని గుర్తించి ఉత్తమ సర్పంచ్ గా జాతీయ అవార్డుకు ఎంపిక చేయడం సంతోషంగా ఉందన్నారు, వచ్చేనెల నవంబర్ 13న దేశ రాజధాని న్యూఢిల్లీలో జరిగే ఆల్ ఇండియా రైటర్స్ 3వ నేషనల్ కాన్ఫరెన్స్ సందర్భంగా ఉత్తమ అవార్డులను అందించనున్నట్లు ఆయన వెల్లడించారు, ఉత్తమ సర్పంచ్ జాతీయ అవార్డుకు ఎంపిక చేసిన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, అంబేద్కర్ నేషనల్ అవార్డు గ్రహీత బుర్రి వెంకన్న, బహుజన సాహిత్య అకాడమీ సంస్థ చైర్మన్ నల్ల రాధాకృష్ణ కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు, ఈ సందర్భంగా దేవరకొండ మండలంలో పలువురు ప్రజాప్రతినిధులు చరవాణి ద్వారా సర్పంచ్ శ్రీను నాయక్ ను అభినందించారు.

## నేడు రాజాపేటలో నగర సంకీర్తన

**రాజాపేట, అక్టోబర్ 30 ప్రభాతవార్త**



రాజపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరం నుండి సోమవారం రాత్రి 7 గంటలకు ఆధ్వర్యంలో శతకోటి హరే రామ నామ జప యజ్ఞం పురస్కరించుకొని శ్రీ పాండురంగ ఆశ్రమం ఆధ్వర్యంలో నగర సంకీర్తన కార్యక్రమం జరుపుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆదివారం వారు వివరాలు తెలుపుతూ సోమవారం రాత్రి జరిగే ఈ పుణ్య కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసి పుణ్యఫలాలు పొందాలని కోరారు.

## దళిత బంధు లబ్ధిదారుల ఆర్థిక సహాయం

**తుంగతుర్తి అక్టోబర్ 30 ప్రభాతవార్త**



మండల కేంద్రానికి చెందిన దళిత బంధు లబ్ధిదారుడు తడకమళ్ళ సురేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది వారి కుటుంబానికి ఆదివారం నాడు తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత గౌరవ శ్రీ డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ ఆదేశాల మేరకు దళిత బంధు తుంగతుర్తి మండల కమిటీ సభ్యులు తడకమళ్ళ రవికుమార్ ఆధ్వర్యంలో దళిత బంధు లబ్ధిదారుల సహకారంతో 11,500/- రూ ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి ప్రగడ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గోపగాని శ్రీను , ఎంపీటీసీ 2 చెరుకు సృజన పరమేష్ , మండల రైతు సమన్వయ సమితి సభ్యులు బొంకురి శ్యాంసుందర్ , దళిత బంధు లబ్ధిదారులు ఆకార భాస్కర్ , మల్లెపాక వెంకన్న , బొంకూరి మధుసూదన్ , బొంకూరి జలేందర్ , తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో స్కావెంజర్లను నియమించాలి

**పెన్ పహాడ్ అక్టోబర్ 30 ప్రభాతవార్త:**



ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుధ్యం మెరుగు పర్చేందుకు స్కావెంజర్లను వెంటనే నియమించాలని బాలల హక్కుల పరిరక్షణ వేదిక మండల కన్వీనర్ వర్కలా అంజయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకర్లతో మాట్లాడుతూ పాఠశాలల్లో గతంలో స్వీపర్లు ఉండటం వల్ల పాఠశాలలు శుభ్రంగా ఉండేవని వారిని తొలగించి వారి పనులను గ్రామ పంచాయితీ సిబ్బందికి అప్పగించారని కానీ వారికున్న గ్రామ పంచాయితీ పనుల వల్ల పాఠశాలలను పట్టించుకోకపోవడంతో పాఠశాలల్లో మరుగుదిడ్లు, ఆవరణ అస్తవ్యస్తంగా మారిందని శుభ్రత లేకుండా పోయిందని కొన్ని పాఠశాలల్లో విద్యార్థులే స్కావెంజర్లుగా మారారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పాఠశాలల్లో పారిశుధ్యం మెరుగుపడలనంటే ప్రత్యేకంగా స్కావెంజర్లను ఏర్పాట్లు చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీఎఫ్ మండల కమిటీ సభ్యులు దాసరి మట్టయ్య, కందిమల్ల మధుసూదన్ రెడ్డి,గజ్జెల ధర్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక పోరాటాలతోనే చట్టసభలకు వెళ్దాం

**తుంగతుర్తి అక్టోబర్ 30 ప్రభాతవార్త**



సామాజిక పోరాటాలతోనే చట్టసభలకు వెళ్లాలని ఎంసిపియుఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గోదగాని రవి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కొత్తగూడ గ్రామంలో కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి శత జయంతి వేడుకల్లో పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ దేశంలో అత్యధికంగా వెనకబడిన వర్గాలు పాలకవర్గాలపై సామాజిక న్యాయ పోరాటాలతో పోరాడి చట్ట సభలకు వెళ్లాలని పిలుపునిచ్చారు. కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ గారి 14వ వర్ధంతి సందర్భంగా అక్టోబర్ 17 నుండి 31 వరకు రాష్ట్రవ్యాప్తంగా బీసీ కుల గణన జరపాలని చట్టసభలలో రిజర్వేషన్ చేయాలని అంశంతో ముందుకు పోవాలన్నార. 75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో అత్యధిక శాతంగా ఉన్న బహుజన ప్రజలకు సామాజిక ఆర్థిక రాజకీయ న్యాయం జరగట్లేదని అన్నారు. బీసీ కుల గణన జరిగితే వారు అన్ని విధాల అభివృద్ధి చెందడానికి అవకాశాలు ఉన్నాయని అన్నారు.కామ్రేడ్ బి.యన్ రెడ్డి రెండుసార్లు ఎమ్మెల్యేగా మూడుసార్లు ఎంపీగా ఎన్నికై చట్టసభలలో ప్రజల సమస్యల కోసం పోరాటం చేశారని అన్నారు. రామన్నపేట నుండి నడికుడి వరకు రైలు మార్గాన్ని సాధించిన యోధుడని ప్రజలకు సాగునీరు త్రాగునీరు అందించాలని లక్ష్యంతో శ్రీరాంసాగర్ రెండవ దశ కాలువకు కాలువకు శంకుస్థాపన చేయించి న ఘనత బిన్ రెడ్డి గారికి దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం సిపిఐయు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వెంకన్న, డివిజన్ నాయకులు ఈదురు వీర పాపయ్య, సామాజిక మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కొత్తగట్టు మల్లయ్య, బహుజన నాయకులు వెంకట యాదవ్, సామాజిక తెలంగాణ రాష్ట్ర నాయకులు పత్య పురం యాదగిరి, ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి షేక్ నజీర్, పార్టీ నాయకులు రమేష్ ఏసబోయిన సుధీర్ వేముల పెద్ద నరసయ్య, ఏపూరి సోమన్న, సంధ్య సరస్వతి, తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ మేరకు పలువురు స్వాతంత్ర సమరయోధులను సన్మానించారు. అనంతరం పలువురు పార్టీలో చేరిన సందర్భంగా పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.

## పుప్పాల నారయ్య మృతి సిపిఐ పార్టీకి తీరని లోటు

**సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి**

**దేవరకొండ అక్టోబర్ 30 ప్రభాతవార్త**



మండలం పడమటి పల్లి గ్రామ సిపిఐ సీనియర్ నాయకులు పుప్పాల నారయ్య మృతి సిపిఐ పార్టీకి తీరనిలోటని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి అన్నారు, ఆదివారం పడమటి పల్లి లో నారయ్య భౌతి కాయంపై ఎర్రజెండా కప్పి, పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు, సిపిఐ పడమటిపల్లి గ్రామ శాఖ కార్యదర్శిగా, దేవరకొండ మండల వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శిగా, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులుగా బాధ్యత నిర్వహించి ఎన్ని ఇబ్బందులు ఎదురైనా పేదల పక్షాన పోరాటాలు చేసేందుకు పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొ నే వారని ఆయన పేర్కొన్నారు, అనంతరం మృతుని కుటుంబాన్ని పరామర్శించారు, నివాళులర్పించిన వారిలో సిపిఐ మండల కార్యదర్శి పార్లపల్లి కేశవరెడ్డి, గ్రామ శాఖ కార్యదర్శి రంగారెడ్డి, సర్పంచ్ కిన్నెర యాదయ్య, గంగిడి రామిరెడ్డి, వలమల్ల ఆంజనేయులు, మాధవ రెడ్డి, సంజీవరెడ్డి, గోవర్ధన్, కోటయ్య, చింతపల్లి పుల్లయ్య, కడారి రాములు, తదితరులు పాల్గొన్నారు,

# లక్షల రూపాయలు కుంభకోణం

**మూడు పాలసొసైటీలో అక్రమాలను నేరుగా కనుగొన్న మదర్ డైరీ చైర్మన్**

**పలువురి సస్పెన్షన్ కు సిద్ధమవుతున్న పాలకవర్గం**



**యాదగిరిగుట్ట, అక్టోబర్ 30 ప్రభాతవార్త** యాదాద్రి బువనగిరి జిల్లా తుర్కపల్లి మిల్క్ చిల్లింగ్ సెంటర్ పరిధిలోని మదర్ డైరీ ఆధీనంలోని మూడు గ్రామాల పాల సొసైటీలో లక్షల రూపాయల అక్రమాలు జరిగినట్లు నేరుగా మదర్ డైరీ చైర్మన్ ఆకస్మిక తనిఖీ చేసి బయటపెట్టారు. ఆదివారం మదర్ డైరీ చైర్మన్ శ్రీకర్ రెడ్డి వివరాలు తెలిపారు. సొసైటీల తనిఖీలో భాగంగా తుర్కపల్లి మండలం గోపాలపురం, వెంకట్ రెడ్డి నగర్, ముల్కలపల్లి గ్రామాల్లోని వెండర్స్ సొసైటీ పాల కేంద్రాలకు చెందిన బిల్లులు, సేకరణ పాలు, రికార్డులు పరిశీలించగా అక్రమాలు జరిగినట్లు చైర్మన్ దృష్టికి వచ్చింది .మొత్తం 30 సెంటర్ల కు చెందిన పూర్తి వివరాలను క్షుణ్ణంగా చైర్మన్ తనిఖీ చేయగా వెండర్స్ సొసైటీ అయిన ఈ మూడు గ్రామాల పరిధిలోని సెంటర్లలో లక్షల రూపాయల మదర్ డైరీ డబ్బులు కాజేసినట్లు ప్రాథమిక స్థాయి విచారణలో ఆయన దృష్టికి వచ్చింది. ఓ సెంటర్లో రెండు సంవత్సరాల నుండి మరో సెంటర్లో 7 నెలల నుండి మరో సెంటర్లో కొన్ని నెలలుగా పాలు పోయకుండా 20 లీటర్లు అంతకంటే ఎక్కువ లీటర్లు రోజు రెండు పూటలు సేకరిస్తున్నట్లు తప్పుడు బిల్లులు సృష్టించి లక్షల రూపాయలు మదర్ డైరీ డబ్బులు ఉద్యోగులు సిబ్బంది కాజేశారు. ఈ విషయంపై పూర్తిస్థాయి నిర్ధారణ చేసి పాలక వర్గ సభ్యుల సలహా మేరకు చర్యలు తీసుకొని ఉన్నట్లు తెలిసింది. బాధ్యులైన తుర్కపల్లి మేనేజర్, సూపర్వైజర్ ,సంబంధమున్న ఇతరులను సస్పెండ్ చేసి తర్వాత పూర్తిస్థాయి విచారణ జరిపించి కఠిన చర్యలు తీసుకొని ఉన్నట్లు మదర్ డైరీ చైర్మన్ శ్రీకర్ రెడ్డి తెలిపారు. పాలకవర్గం సమావేశంలో మదర్ డైరీ శ్రేయస్సు కోసం నష్టాల నుండి లాభాల వైపు నడిపించే కార్యక్రమం లో భాగంగా పలు కీలక తీర్మానాలు పాలకవర్గం ఆమోదం మేరకు చేయనున్నట్లు చైర్మన్ చెప్పారు. కాగా ఈ మూడు పాల సెంటర్ల లో జరిగిన అక్రమాలపై సోషల్ మీడియాలో ప్రచారం కొనసాగుతూనే ఉంది.

## అంబేద్కర్ ఉత్తమ సేవారత్న పురస్కారం అందుకున్న శివలీల

**కనగల్, అక్టోబర్ 30 ప్రభాతవార్త**



మండల పరిధిలోని కన్నేకల్ గ్రామానికి చెందిన సామాజిక సేవకురాలు కంబాల శివలీల చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించి యదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం పాటిమట్ల గ్రామానికి చెందిన కురమేటి నవీన్ స్థాపించిన మాతృదేవోభవ పితృదేవోభవ సంస్థ ఆధ ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఉత్తమ సేవారత్న పురస్కారం అందజేసి ఆమెను సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో చాలా మంది మానవత్వంతో పేదలకు, నిరాశ్రయులకు సహాయం చేసేందుకు ముందుకు వస్తున్నారన్నారు. వారందరికీ ఈ పురస్కారం అంకితం చేస్తున్నట్లు ఆమె తెలిపారు.

## క్లాస్‌మేట్ కుటుంబానికి ఆర్థిక సహాయం

**చిట్యాల, అక్టోబర్ 30 ప్రభాతవార్త**



అనారోగ్యంతో మృతి చెందిన తమ క్లాస్‌మేట్ కుటుంబానికి చిట్యాలకు చెందిన 1989-90 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఆర్థిక సహాయం చేశారు. చిట్యాలకు చెందిన వంగాల నర్సింహ కొంత కాలం క్రితం అనారోగ్యంతో మృతి చెందగా ఆర్థిక ఇబ్బందులు పడుతున్న వారి కుటుంబ సభ్యులకు రూ. 10 వేలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి కృష్ణ, మెండే వెంకన్న, చొల్లేటి ఓంప్రకాష్, కోనేటి కృష్ణ, సిలివేరు నర్సింహ, బిజ్జల శ్రీను, పొన్నం రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## జన సంద్రంగా మారిన చండూరు

**చండూరు రూరల్, అక్టోబర్ 30 ప్రభాతవార్త**



మండలంలోని బంగారిగడ్డలో ఆదివారం నిర్వహించిన సిఎం కెసిఆర్ బహిరంగ సభతో చండూరు పట్టణం జన సంద్రంగా మారింది. బహిరంగ సభకు ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి కెసిఆర్ హాజరుకావడంతో లక్షలాది మంది కార్యకర్తలు, నియోజకవర్గంలోని ఆయా గ్రామాల ప్రజలు భారీగా తరలివచ్చారు. ఆద్యంతం జన జాతరగా సభ సాగింది. పట్టణానికి నాలుగు వైపులా వెళ్లే దారులన్ని బహిరంగ సభకు వచ్చిన వాహనాలతో నిండిపోయాయి. దీంతో ఒక్కసారిగా చండూరు పట్టణం గులాబిమయంగా మారింది. కళాకారుల ఆట పాటలు, ధూమ్ దామ్‌లతో కళాకారులు ఆకట్టుకున్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ నియోజకవర్గ, స్థానిక సమస్యలపై ప్రసంగిస్తున్న సందర్భంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు హర్షధ్వానాలు చేశారు. నియోజకవర్గ అభివృద్ధి, ఫ్లోరైడ్ సమస్య పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలు, ప్రాజెక్టుల నిర్మాణం, రహదారుల నిర్మాణానికి చర్యలు చేపడతామని కెసిఆర్ బహిరంగ సభలో ప్రకటించంతో నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఎండను సైతం లెక్కచేయకుండా ప్రజలు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి సంయమనంతో కెసిఆర్ ప్రసంగాన్ని ఆసక్తిగా తిలకించారు. టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు బహిరంగ సభ విజయవంతానికి ఏర్పాట్లు పూర్తి చేయడంతో కార్యకర్తలు, ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోలేదు. కొంత మంది ప్రజలు తాగు నీటి ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పోలీస్ బలగాలను భారీ బందోబస్తును ఏర్పాటు చేశాయి.

## రాజ్యాధికారం ప్రతి ఒక్కరి హక్కు

**నాంపల్లి, అక్టోబర్ 30 ప్రభాతవార్త** రాజ్యాధికారం అందరి హక్కు అని, కొందరి చేతుల్లో ఉండడం దురదృష్టకరమని, బహుజనుల రాజ్యాధికారం దక్కించుకునే అత్యంత కీలక సమయం ఆసన్నమైందని స్వతంత్ర అభ్యర్థి వీరభోగ వసంతరాయలు అన్నారు. శనివారం మండలం కేంద్రంలో ఆయన ప్రజాపతి గుర్రంపై తిరుగుతూ వినూత్న ప్రచారం నిర్వహించారు. మండల కేంద్రంలో సంత కావడంతో పలు గ్రామాల నుండి వచ్చిన ప్రజలు స్టూలు గుర్తుకు ఓటు వేయాలని ఈ వినూత్నమైన ప్రచారాన్ని ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా వసంత రాయలు విలేకరులతో మాట్లాడుతూ సేవా కార్యక్రమాల్లో సేవా రత్న జాతీయ అవార్డు గ్రహీతనైనా నేను బ్రతకడానికి రాజకీయాల్లోకి రాలేదని, మార్పు కోసం పోటీలో ఉన్నానని, అవకాశం ఇస్తే సేవ చేసి చూపిస్తానని, మునుగోడు ప్రజల దీవెనలు కావాలని ఆయన కోరారు.

# టిఆర్ఎస్‌లో చేరికలు

**మునుగోడు, అక్టోబర్ 30 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పలువురు టిడిపి నాయకులు బండారు రఘు గుప్తా ఆదివారం నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా భూపాల్‌రెడ్డి ఆయనకు గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ కలలు కంటున్న బంగారు తెలంగాణ సాధనలో భాగస్వామ్యమై తన వంతు పాత్ర పోషిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంచర్ల కృష్ణారెడ్డి, నారబోయిన రవి ముదిరాజ్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లిఖార్జున్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, వైస్ ఎంపిపి అనంత వీణ లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ సభకు తరలివెళ్లిన టిఆర్ఎస్ నాయకులు

**నాంపల్లి, అక్టోబర్ 30 ప్రభాతవార్త**

చండూరులో ఆదివారం నిర్వహించిన సిఎం కెసిఆర్ బహిరంగ సభకు నాంపల్లి మండలం నుండి టిఆర్ఎస్ శ్రేణులు భారీగా వాహనాల్లో తరలివెళ్లారు. ఈ వాహనాలను రాష్ట్ర పశుసంవర్ధకశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అంగడిబజారులో జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణారెడ్డి, టిఆర్ఎస్ నాయకులు వెంకన్నగౌడ్, గుర్రం పవన్‌కుమార్‌గౌడ్, చరణ్, పాండు, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఉత్తమ సేవారత్న పురస్కారం అందుకున్న మేడి

**చిట్యాల రూరల్, అక్టోబర్ 30 ప్రభాతవార్త**



కరోనా విపత్కర పరిస్థితుల్లో పేదలకు, వృద్దులకు అన్నదానం, మాస్కులు పంపిణీ చేస్తూ ప్రజల్లో అవగాహన కల్పించి విశిష్ట సేవలందించినందుకు గాను మండలంలోని వట్టిమర్తి గ్రామానికి చెందిన జిల్లా యువజన సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి మేడి హరికృష్ణకు మాతృదేవోభవ పితృదేవోభవ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలంలోని పాటిమట్ల గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఆ సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ కురుమేటి నవీన్, వరల్డ్ రికార్డర్ డాక్టర్ సంపత్‌కుమార్‌లు శాలువాతో సత్కరించి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఉత్తమ సేవారత్న పురస్కారాన్ని అందజేసి జ్ఞాపికను బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా విపత్కర పరిస్థితుల్లో నేను నిర్వహించిన కార్యక్రమాలను గుర్తించి ఈ పురస్కారానికి ఎంపిక చేసిన సంస్థ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజికవేత్త పూర వేణు, నరేందర్, రాజు, మురళి, నరేష్, సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాజగోపాల్‌రెడ్డిని చిత్తు చిత్తుగా ఓడించాలి

మునుగోడు, అక్టోబర్ 30 ప్రభాతవార్త

తన స్వార్థం కోసం ఉప ఎన్నికను తీసుకువచ్చిన బిజెపి అభ్యర్థి రాజగోపాల్‌రెడ్డిని చిత్తు చిత్తుగా ఓడించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పిలుపునిచ్చారు. చండూరు మండలం బంగారిగడ్డలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఏడాది తరువాత జరగాల్సి న ఎని ్నకలు ఇప్పుడెందుకు జరుగుతున్నాయో ప్రజలు గమనించాలన్నారు. ఈ నాలుగేళ్ల కాలంలో ప్రభుత్వం అభివృద్దికి సహకరించనందున ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశానని రాజగోపాల్‌రెడ్డి చెబుతున్నాడని, నియోజకవర్గ అభివృద్ధికి మాత్రమే ఆయన ఈ నిర్ణయం తీసుకున్నాడా అని ప్రశ్నించారు. ఇది వాస్తవం కాదని, బిజెపి అధిష్టానం ఢిల్లీ నుండి సాగించిన కుట్ర ఫలితంగా ఈ ఎన్నిక వచ్చిందన్నారు. రాజగోపాల్‌రెడ్డికి రూ. 22 వేల కోట్ల కాంట్రాక్టు ఇచ్చినట్లు ప్రచారం జరిగిందని, రూ. 18 వేల కోట్ల కాంట్రాక్టు ఇచ్చారని రాజగోపాల్‌రెడ్డి స్వయంగా ఒప్పుకున్నారన్నారు. బిజెపి ఆయనకు కాంట్రాక్టు ఇచ్చినందునే రాజీనామా చేశానని చెప్పకనే చెప్పాడన్నారు. పార్టీ మారితే నష్టం లేదని, కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయకముందే గత మూడేళ్లుగా బిజెపితో అక్రమ సంబంధం పెట్టుకున్నాడన్నారు. ఇలాంటి అవినీతిపరులను స్వార్థపరులను చిత్తుచిత్తుగా ఓడించాలన్నారు. బిజెపి అంబేద ్కర్ రాసిన రాజ్యాంగాన్ని సర్వనాశనం చేస్తుందన్నారు. హిందువులు మాత్రమే దేశంలో ఉండాలని తప్పుడు సిద్దాంతాన్ని బిజెపి ముందుకు తీసుకువస్తుందన్నారు.